RNI-TELTEL/2017/72695

8 జనవరి 2023

# శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :309

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## మధ్యాహ్న భోజనానికి 34 కోట్లు విడుదల



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** 202223 విద్యాసంవత్సరానికిగాను మధ్యాహ్న భోజనం పథకానికి రూ.33.92 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు శనివారం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన ఉత్తర్వులిచ్చారు. కోడిగుడ్ల సరఫరా బిల్లులు చెల్లించడానికి ఈ నిధులను రిలీజ్ చేశారు.

వంట చార్జీలు పెంచుతూ ఉత్తర్వులు మధ్యాహ్న భోజన పథకం కింద వంట చార్జీలను పెంచుతూ విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

వివరాలు 2లో..

## బీజేపీతోనే రిజర్వేషన్లకు ముప్పు

### గిరిజనులకు అండగా సీఎం కేసీఆర్

### 81 వేల కొత్త ఉద్యోగాల్లో 10% అమలు

### బీఈఎస్ఎస్ సభలో మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కేంద్రంలోని బీజేపీ సర్కార్ వ్యవహరిస్తున్న తీరుతో రిజర్వేషన్లకు ముప్పుపొంచి ఉన్నదని, ఈ విషయంలో గిరిజనులు ఆ పార్టీ పట్ల అప్రవ ి త్తంగా ఉండాలని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు సూచించారు. శనివారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని జీఎమ్మార్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన

వివరాలు 2లో..

## బండి సంజయ్ పై నాన్ బెయిలబుల్ కేసు

- కామారెడ్డి కలెక్టరేట్ ముట్టడి ఘటనలో అరెస్టు
- అనుచరులు 12 మంది పైనా కేసు పెట్టిన పోలీసులు
- మరో 25 మంది కోసం గాలింపు


వివరాలు 2లో..



చిత్తశుద్ధి, అంకితభావం, అంతకుమించి మంచి మనసుతో చేసిన ప్రతి పని అద్భుతమైన ఫలాలను అందిస్తుందని మరోసారి రుజువైంది.ఎనిమిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ గుండెకాయలాంటి హైదరాబాద్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడంతో నగరం నేడు ప్రపంచ మేటిగా ఎదిగింది. ప్రపంచమంతా ఆర్థిక మాంద్యం భయంతో వణికిపోతున్న ప్రస్తుత సమయంలోనూ తనకు ఎదురే లేదన్నట్టుగా వృద్ధిలో హైదరాబాద్ దూసుకుపోతున్నది. 2023 సంవత్సరంలో ఆసియా పసిఫిక్ రీజియన్‌లోని మహామహా నగరాలన్నింటినీ వెనుకకు నెట్టి ఆర్థిక వృద్ధిలో హైదరాబాద్ నంబర్ వన్‌గా నిలుస్తుందని ప్రఖ్యాత ఆర్థిక విశ్లేషణ సంస్థ 'ఆక్స్‌ఫర్డ్ ఎకనమిక్స్' తన తాజా నివేదికలో ప్రకటించింది. ఇప్పటికే ఆర్థికంగా గొప్పగా వ్యవస్థీకృతమైన షాంఘై, టోక్యో, సింగపూర్ వంటి నగరాలను కూడా హైదరాబాద్ వెనక్కు నెట్టనున్నదని తెలిపింది. ఆక్స్‌ఫర్డ్ ఎకనమిక్స్‌లో ప్రపంచవ్యాప్తంగా 300 మంది ఆర్థికవేత్తలు, విశ్లేషకులు ఉన్నారు. ఇది స్వతంత్రంగా నడిచే గ్లోబల్ ఎకనామికల్ ఫోర్‌కాస్టింగ్, ఎకనామెట్రిక్ అనాలిసిస్ సంస్థ.

# మేరా సిటీ మహాన్

- బీజింగ్‌ను బీట్ చేసి, టోక్యోను తోసేసి హైదరాబాద్ పరుగు
- ఈ ఏడాది ఆర్థిక వృద్ధిపై ఆక్స్‌ఫర్డ్ ఎకనమిక్స్ అంచనా
- 2023లో వృద్ధిరేటు 6 శాతానికి పైగా పెరుగుదల
- ఇది దక్షిణ భారత ఆర్థిక చైతన్యం పర్యవసానం
- తయారీ, ఐటీ రంగాల్లో వెల్లువెత్తుతున్న పెట్టుబడులు
- ఆర్థిక మాంద్యాన్ని అధిగమించనున్న నగరం
- 2023లో ఆసియా పసిఫిక్‌లో నంబర్ వన్
- భారీగా పెట్టుబడుల సాధనే వృద్ధికి కారణం
- ఆఫీస్ స్పేస్ వినియోగంలో కొత్త రికార్డులు
- తెలంగాణ ప్రభుత్వ చిత్తశుద్ధికి ప్రతీక



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఈ సంవత్సరంలో ఏసియా పసిఫిక్ రీజియన్‌లోని మహామహా నగరాల న్నింటినీ వెనుకకు నెట్టి ఆర్థిక వృద్ధిలో హైదరాబాద్ నంబర్ వన్‌గా నిలుస్తుందని ప్రఖ్యాత ఆర్థిక విశ్లేషణ సంస్థ 'ఆక్స్‌ఫర్డ్ ఎకనమిక్స్' తన తాజా నివేదికలో ప్రకటించింది. ఇప్పటికే ఆర్థికంగా గొప్పగా వ్యవస్థీకృతమైన షాంఘై, టోక్యో, సింగపూర్ వంటి నగరాలను కూడా హైదరాబాద్ వెనక్కు నెట్టనున్నదని తెలిపింది. ఆక్స్‌ఫర్డ్ ఎకనమిక్స్‌లో ప్రపంచవ్యాప్తంగా 300 మంది ఆర్థికవేత్తలు, విశ్లేషకులు ఉన్నారు. ఇది స్వతంత్రంగా నడిచే గ్లోబల్ ఎకనామికల్ ఫోర్‌కాస్టింగ్,

వివరాలు 2లో..


## భారత యుద్ధ విమాన మహిళా పైలెట్ అవని చతుర్వేది అరుదైన ఘనత



- ఈ నెల 12 నుంచి ఇండో-జపాన్ వైమానిక విన్యాసాలు
- జపాన్ లోని హయకురి ఎయిర్ బేస్ లో విన్యాసాలు
- విదేశాల్లో భారత్ తరపున పాల్గొంటున్న తొలి మహిళా పైలెట్ అవని
- గతంలో మిగ్-21 బైసన్ యుద్ధ విమానం నడిపిన అవని

వివరాలు 2లో..

## జమ్మూ కశ్మీర్ లో ఆజాద్ కు షాకిచ్చిన విధేయులు



- తిరిగి కాంగ్రెస్ లోకి 17 మంది కీలక నేతలు
- భారత్ జోడో యాత్ర రాష్ట్రంలో ప్రవేశించే ముందు కీలక పరిణామం
- జోడో యాత్రలో పాల్గొననున్న ఫరూక్, ముఫ్తి

వివరాలు 2లో..

## సువాసనలు వెదజల్లే వెండి చీర

### ఆవిషరించిన మంత్రి కేటీఆర్


### సిరిసిల్ల కార్మికుడికి అభినందనలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** చేనేత కళాకారులకు పుట్టినిల్లు అయిన సిరిసిల్ల మరో అద్భుత ఆవిష్కరణకు వేదికైంది. చేనేత కళాకారుడు నల్లా విజయ్ సువాసనలు వెదజల్లే వెండి చీరను మగ్గంపై నేశాడు. ఈ చీర ను మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌లో శనివారం ఆవిష్కరించారు. సుగంధ ద్రవ్యాలు, వెండితో నెలన్నరపాటు శ్రమించి ఈ చీరను తయారు చేశానని కేటీఆర్‌కు విజయ్ వివరించాడు. ఇప్పటిదాకా విజయ్ నేసిన వస్త్ర ఉత్పత్తులకు సం బంధించిన వివరాలను కేటీఆర్ అడిగి తెలుసుకొన్నారు. విజయ్ కళా నైపుణ్యాన్ని ప్రశంసించారు. తెలంగాణ నేతన్నల

వివరాలు 2లో..

## 14-16 వరకు కాలేజీలకు సెలవులు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో ఈ నెల 14 నుంచి 16 వరకు జూనియర్ కాలేజీలకు సెలవులిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ప్రభు త్వ, ఎయిడెడ్, ప్రైవేట్ జూనియర్ కాలేజీలు, గురుకులాలు, కేజీబీవీలు, మాడల్‌స్కూళ్లు విధిగా సెలవులను పాటించాలని ఇంటర్‌బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్ శనివారం ఆదేశాలిచ్చారు.

వివరాలు 2లో..

## రైతులూ.. అపోహలు వద్దు

### మాస్టర్‌ప్లాన్ ముసాయిదానే.. తుది నిర్ణయం కాదు

### భూములు పోతాయని కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారు

### కామారెడ్డి కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ స్పష్టీకరణ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కామారెడ్డి మాస్టర్‌ప్లాన్‌పై రైతులకు ఎలాంటి అపోహలు వద్దని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ స్ప ష్టంచేశారు. భూములు పోతాయని కొందరు పదేపదే చెబుతూ రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. భూ ములు పోతాయని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. ప్రస్తుతం జారీ చేసింది బృహత్ ప్రణాళిక ముసాయిదా మాత్రమేనని తెలిపారు. శనివారం కలెక్టర్ పాటిల్ మీడియాతో మాట్లాడారు. మాస్టర్‌ప్లాన్ ప్రస్తుతం డ్రాఫ్ట్ దశలోనే

వివరాలు 2లో..

## వ్యవసాయ ప్రాజెక్టుకు గోల్డ్ ఐకాన్

### స్మార్ట్ న్యూట్రియంట్ మేనేజ్‌మెంట్ ఆఫ్ సాయిల్‌కు అవార్డు

### రాష్ట్రపతి నుంచి అందుకున్న సంస్థ డైరెక్టర్ రమాదేవి

### డిజిటల్ ఇండియా అవార్డ్స్- 2022లో సత్కారం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్ర ప్రాజెక్టుకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన డిజిటల్ ఇండియా అవార్డ్స్-2022లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ సహకారంతో ఏర్పాటైన

వివరాలు 2లో..




# జమ్మూ కశ్మీర్ లో ఆజాద్ కు షాకిచ్చిన విధేయులు

**విజయవాడ(** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో యాత్ర' జమ్మూ కశ్మీర్ లో ప్రవేశించే ముంగిట ఆ పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చింది. గతేడాది అనూహ్య పరిణామాల మధ్య కాంగ్రెస్ ను వీడి జమ్మూ కశ్మీర్ లో కొత్త పార్టీ పెట్టిన సీనియర్ నేత గులాం నబీ ఆజాద్ కు షాక్ తగిలింది. ఆజాద్ స్థాపించిన డెమోక్రటిక్ ఆజాద్ పార్టీ (డీఏపీ) లో చేరిన ఆయన విధేయులు తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. జమ్మూ కశ్మీర్ మాజీ ఉప ముఖ్యమంత్రి తారా చంద్, మాజీ మంత్రి పీర్జాదా మొహమ్మద్ సయీద్ సహా 17 మంది కీలక నేతలు కాంగ్రెస్ పార్టీలోకి తిరిగొచ్చారు. చాంద్, బల్వాన్ సింగ్ గులాం నబీ ఆజాద్‌కు విధేయులు. ఆజాద్ తో పాటు కాంగ్రెస్‌ను వీడిన వీరు ఆయన నెలకొల్పిన డీఏపీలో చేరారు. అయితే, రాష్ట్రంలో డీఏపీ సెక్యులర్ ఓట్లను చీల్చే ప్రమాదం ఉందని, దానివల్ల బీజేపీ బలోపేతం అవుతుందని భావించిన నేతలు తిరిగి సొంత గూటికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. వీరంతా ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేజీ వేణుగోపాల్, జైరాం రమేశ్, ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ రజనీ పాటిల్ సమక్షంలో తిరిగి సొంత గూటికి వచ్చారు. ఆజాద్ తో స్నేహం వల్లే కాంగ్రెస్ ను వీడి తాము తప్పు చేశామని నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర మరికొన్ని రోజుల్లో జమ్మూ కశ్మీర్ లో ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం కాంగ్రెస్ కు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. నేషనలిస్ట్ కాంగ్రెస్, పీడీపీ అధినేతలు ఫరూక్ అబ్దులా, మెహబూబా ముఫ్తీ.. శ్రీనగర్ లో ఈ యాత్రలో రాహుల్ తో కలిసి నడుస్తామని ప్రకటించారు. దాంతో, జమ్మూ కశ్మీర్ లో రాజకీయ పరిణామాలన్నీ కాంగ్రెస్ కు అనుకూలంగా మారబోతున్నాయి. కొత్త పార్టీతో ముందుకెళ్లాలని చూసిన ఆజాద్ కు, అధికారంలోకి రావాలని చూస్తున్న బీజేపీకి ఇది మింగుడు పడబోదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# వ్యవసాయ ప్రాజెక్టుకు గోల్డ్ ఐకాన్

- మొదటి పేజి తరువాయి
వ్యవసాయ రంగ ప్రాజెక్ట్ స్మార్ట్ న్యూట్రియంట్ మేనేజ్‌మెంట్ ఆఫ్ సాయిల్‌కు 'గోల్డ్ ఐకాన్' పురస్కారం లభించింది. శనివారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా తెలంగాణ ఐటీ శాఖ ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ డైరెక్టర్ రమాదేవి, ఐటీ శాఖ సీనియర్ కన్సల్టెంట్ సుధీర్ కుమార్ ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు మాట్లాడుతూ%"%అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగించడంలో తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, అందులో భాగంగానే ఐటీ శాఖ పరిధిలోని ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్‌ను ఏర్పాటు చేసి ప్రభుత్వ-ప్రైవేట్ సంస్థలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. నూతనంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలైన కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్‌లు వివిధ రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. వీటిని సమర్థవంతంగా వినియోగించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిపుణులను నియమించి ఆయా టెక్నాలజీలను వివిధ రంగాల్లో వినియోగించేందుకు ప్రో త్సహిస్తున్నామన్నారు. ఇలా బృహత్ కార్యక్రమాల ఫలితంగానే వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రాజెక్టు స్మా ర్ట్ న్యూట్రియంట్ మేనేజ్‌మెంట్ ఆఫ్ సాయిల్‌కు గోల్డ్ ఐకాన్ అవార్డు వరించిందన్నారు. టెక్నాలజీలను వ్యవసా యం, ఆరోగ్య సంరక్షణ, పర్యావర ణం, రవాణ వంటి రంగాలతోపాటు మరిన్ని రంగాలకు వర్తించేలా రాష్ట్ర ప్ర భుత్వం ప్రోత్సాహక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు.

# సువాసనలు వెదజల్లే వెండి చీర

- మొదటి పేజి తరువాయి
అనితర సాధ్యమైన, అద్భుతమైన ప్రతిభకు విజయ్ నిదర్శనం అని కొనియాడారు. సిరిసిల్లకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అభిలషించారు. విజయ్‌కి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు.

# నిర్మాణంలో ఉన్న భవనం కూలి ఇద్దరు వ్యక్తుల మృతి

**-బిల్డర్ అత్యుత్సాహమే ప్రమాదానికి కారణమంటున్న స్థానికులు**





నిర్మాణంలో ఉన్న భవనం కూలి ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం ఇంటి నిర్మాణదారులు పైకప్పు (స్లాబ్) వేయడం మొదలు పెట్టారు. అయితే మధ్యాహ్నం సమయంలో పై స్లాబ్ వేసేందుకు రెడీ మిక్స్ వారు నాణ్యత లేని పునాదులు, పిల్లర్లకు సపోర్ట్ తీసుకోవడంతో పిల్లర్లు విరిగిపోయాయి. దీంతో అక్కడ పని చేస్తున్న ఇద్దరు కూలీలు శిథిలాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక అధికారులు, జీహెచ్ఎంసి అధికారులు, పోలీసులు శిథిలాల కింద నుండి మృత దేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.బిల్డర్ అత్యుత్సాహమే ప్రమాదానికి కారణమని స్థానికులు అంటున్నారు. మూడో స్లాబ్ వేసి పది రోజుల గడవక ముందే మరో స్లాబ్ వేయడంతో ప్రమాదానికి కారణాలు అని స్థానికులు ఆరోపిస్తున్నారు. త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలనే తొందర పాటు ప్రమాదానికి దారి తీసిందని, రాజకీయ పలుకుబడి ఉందని అధిక అంతస్తులు వేయడం అధికారుల వత్తిడి తట్టుకోలేక బిల్డర్ త్వరిత గతిన పూర్తి చేయాలనే కారణమే ప్రమాదానికి కారణమని స్థానికులు పేర్కొన్నారు.

# బండి సంజయ్ పై నాన్ బెయిలబుల్ కేసు

హైదరాబాద్ :మాస్టర్ ప్లాన్ కు వ్యతిరేకంగా మూడు రోజుల నుంచి కామారె డ్డిలో రైతులు ఆందోళన చేస్తున్నారు. రైతులకు మద్దతుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ శనివారం కామారెడ్డి కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో కామారెడ్డిలో ఉద్రిక్తత నెలకొంది. ప్రభుత్వ వాహనం ధ్వంసమైంది. పోలీసులకు, బీజేపీ నాయకులకు మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో బండి సంజయ్ తో పాటు పలువురు బీజేపీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. కామారెడ్డిలో సెక్షన్ 30 అమల్లో ఉందని ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. శాంతిభద్రతలకు వి ఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కామారెడ్డి శివారులో మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలనీ రైతులు ఆందోళన నిర్వహిస్తున్నారు.. పొలాల వద్ద నిరసన తెలుపుతున్నారు. తాజాగా బండి సంజయ్ పై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డితో పాటు 12 మందిపై పోలీసులు కేసు పెట్టారు. అనుమతి లేకుండా ఆందోళన చేపట్టడం, కలెక్టరేట్ ముట్టడికి ప్రయత్నించినందుకు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. కామారెడ్డిలో ఉద్రిక్తతలకు కారణమైన మరో 25 మంది కోసం పోలీసులు గాలిస్తున్నారు. అడ్లూర్ ఎల్లారెడ్డిలో శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడిన రైతు కుటుంబాన్ని బండి సంజయ్ పరామర్శించారు. అక్కడి నుంచి కలెక్టరేట్ కు వెళ్లి ధర్నా చేయడానికి ప్రయత్నించిన సంజయ్ ను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. కలెక్టరేట్ ముందు పెట్టిన బారికేడ్లను బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. మరికొందరు కలెక్టరేట్ గేట్లు ఎక్కి లోపలికి దూకేశారు. వారిని చెదరగొట్టి, బండి సంజయ్ ను పోలీసులు అరెస్టు చేశారు. నిన్న జరిగిన ఈ ఘటనలపై పోలీసులు ఇవాళ కేసు నమోదు చేశారు.

# మేరా సిటీ మహాన్

- మొదటి పేజి తరువాయి
ఎకనామెట్రిక్ అనాలిసిస్ సంస్థ. దక్షిణ భారతదేశంలోని బెంగళూరు నగరం కూడా 2023లో హైదరాబాద్‌లాగే మెరుగైన ఆర్థిక వృద్ధిని సాధిస్తుందని ఈ సంస్థ పేర్కొన్నది.

**మాంద్యం గుప్పిట్లో ప్రపంచం**

ప్రపంచం ప్రస్తుతం క్రమంగా ఆర్థిక మాంద్యం గుప్పిట్లోకి వెళ్లిపోతున్నదని అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ఇప్పటికే ప్రకటించాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, కరోనా వంటి కారణాలతో అమెరికా వంటి అగ్రదేశాలు కూడా ఆర్థికంగా కుదేలవుతున్నాయి. 2022 చివరలో మొదలైన ఈ పరిస్థితి 2023లో తీవ్ర ప్రభావం చూపుతుందని ఆర్థికవేత్తలు అంచనా వేశారు.

ఈ క్రమంలో ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ సంస్థ తాజాగా విడుదల చేసిన నివేదిక సంచలనంగా మారింది. ఈ సంస్థ ఆసియా పసిఫిక్ రీజియన్‌లోని ప్రధాన నగరాల్లో మౌలిక వసతులు, 2022లో ఆర్థిక వృద్ధి, స్థానిక పరిస్థితులు, రాబడుతున్న జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులు, వివిధ రంగాల్లో సాధిస్తున్న వృద్ధి రేటుతో పాటు వివిధ అంతర్జాతీయ సంస్థలు పలు రంగాల్లో నిర్వహించిన సర్వేలను ప్రామాణికంగా తీసుకొని 2023లో నగరాల ఆర్థిక వృద్ధి ఎలా ఉంటుందనే అంచనాలను రూపొందించింది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన చైనాకు వెన్నెముక వంటి షాంఘై, బీజింగ్ నగరాలతోపాటు ఆసియాలో అతిపెద్ద నగరాలైన టోక్యో, హాంకాంగ్, సింగపూర్, బ్యాంకాక్ కూడా 2023లో ఆర్థిక మాంద్యం బారిన పడనున్నాయని తెలిపింది.

**వృద్ధిలో.. తగ్గేదే లే**

ఆర్థికంగా కొమ్ములు తిరిగిన నగరాలు కూడా మాంద్యం దెబ్బకు కుదేలవుతుండగా, హైదరాబాద్ మాత్రం తగ్గేదే లే అంటున్నది. ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ ఆసియా పసిఫిక్ రీజినల్ అవుట్‌లుక్ నివేదిక ప్రకారం హైదరాబాద్ నగరం 2023లో 6 శాతానికిపైగా వృద్ధిరేటు నమోదుచేయనున్నది. బెంగళూరు కూడా ఇంచుమించు ఇదే స్థాయిలో వృద్ధి నమోదు చేయనున్నది. చైనా నగరాలు కొవిడ్-19తో విలవిలలాడుతున్న దరిమిలా 2023లో అవి ఆర్థికంగా కోలుకొనే పరిస్థితులు చాలా తక్కువగా ఉన్నట్టు వెల్లడించింది. బ్యాంకాక్ నగరం పర్యాటక రంగంలో కొంతమేర కోలుకొనే అవకాశమున్నదని తెలిపింది.

**పెట్టుబడుల ఆకర్షణే ఆయువుపట్టు**

హైదరాబాద్ మహా నగరం ఈ ఏడాది అనూహ్య ఆర్థిక వృద్ధి సాధించటానికి కొన్ని సంవత్సరాలుగా నిలకడగా వస్తున్న జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులే కారణంగా నిలుస్తాయని ఆర్థికవేత్తలు అంటున్నారు. గతంలో దేశీయ దిగ్గజ ఐటీ, ఐటీఎస్ కంపెనీలు బెంగళూరు వైపు మాత్రమే చూసేవి. గత ఎనిమిదేండ్లుగా హైదరాబాద్ నగరం పెట్టుబడులకు స్వర్గధామంగా మారింది. పెట్టుబడుల ఆకర్షణకు ఇక్కడ వాతావరణ అనుకూలత ఒక కారణమైతే, తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో వేల కోట్లు వెచ్చించి సమకూరుస్తున్న రహదారులు, ఫ్లైఓవర్లు, మంచినీరు, పార్కులు, 24 గంటల విద్యుత్తు సరఫరా తదితర మౌలిక వసతులు మరో ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి.

ప్రపంచ ఐటీ దిగ్గజాలైన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్, ఆపిల్ కంపెనీలు తమ రెండో అతి పెద్ద కార్యాలయాలను హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేశాయి. వీటితోపాటు పదుల సంఖ్యలో కంపెనీలు తమ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లను సైతం ఇక్కడే ప్రారంభించాయి. వచ్చే రెండుమూడేండ్లలో డాటా సెంటర్ల ఏర్పాటుకోసం సుమారు రూ.50 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్టు మైక్రోసాఫ్ట్, అమెజాన్ ప్రకటించాయి. డాటా సెంటర్ల ఏర్పాటుకు మరిన్ని కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ లెక్కన డాటా సెంటర్ల విభాగంలోనే రూ.60 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ప్రస్తుతం అమెజాన్, మైక్రోసాఫ్ట్, కంట్రోల్ ఎస్ డాటా సెంటర్ల నిర్మాణం పురోగతిలో ఉన్నది. భవిష్యత్తులో మరింత విస్తరించేందుకు ఆయా కంపెనీలు ఆసక్తి చూపుతుండగా, కొత్తగా మరిన్ని కంపెనీలు ముందుకు వస్తున్నాయి.

**ఎగుమతులు రూ.రెండు లక్షల కోట్లు**

ఐటీ ఎగుమతుల్లో గత ఏడాది దేశవ్యాప్తంగా 17.20 శాతం వృద్ధి రేటు ఉంటే, తెలంగాణలో 26.14 శాతం నమోదైంది. 2022-23లోనూ ఐటీ రంగంలో 17 నుంచి 20 శాతం వృద్ధి రేటు నమోదయ్యే అవకాశం ఉన్నదని అంచనా. దాని ప్రకారం 2022-2023లో హైదరాబాద్ నుంచి ఐటీ ఎగుమతులు రూ.2 లక్షల కోట్లు దాటే అవకాశం ఉన్నది. ఆఫీస్ స్పేస్ వినియోగం లో బెంగళూరును హైదరాబాద్ ఎప్పుడో దాటేసింది. కొత్త ఐటీ, ఐటీ ఆధారిత కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగానే ఏర్పాటు కావడంతో ఐటీ ఎగుమతుల వృద్ధి రేటు గణనీయంగా పెరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**ఆఫీస్ స్పేస్‌లో బెంగళూరును దాటి**

ఆఫీస్‌స్పేస్ వినియోగంలో హైదరాబాద్ గణనీయమైన వృద్ధి సాధించిందని అన్‌రాక్ ప్రాపర్టీ కన్సల్టెంట్ ఇండియా తన నివేదికలో ఇప్పటికే స్పష్టం చేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ భాగంలో కొత్త ఆఫీస్ స్పేస్ విభాగంలో బెంగళూరును

హైదరాబాద్ అధిగమించింది. 2022-23 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో హైదరాబాద్ నగరంలో కొత్తగా 8.2 మిలియన్ చదరపు అడుగుల మేర ఆఫీస్ స్పేస్ వినియోగంలోకి వచ్చింది.

ఈ విభాగంలో తొలి ఏడు నగరాల్లో హైదరాబాద్ 34 శాతం వాటాతో అగ్రభాగాన నిలిచింది. ఆ తర్వాత బెంగళూరు 26 శాతం, దేశ రాజధాని నగరం ఢిల్లీ 21 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

# మీరేమైనా పూజారా?

- అయోధ్య మందిరం 2024 జనవరి 1న రెడీ అవుతుందన్న అమిత్ షా
- ఆలయాలకు సంబంధించిన ప్రకటనలు మీకెందుకన్న ఖర్గే
- శాంతిభద్రతలను కాపాడటం మీ బాధ్యత అని వ్యాఖ్య




**హైదరాబాద్** 2024 జనవరి 1వ తేదీ నాటికి అయోధ్య రామమందిరం ప్రారంభమవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. ఈ విషయాన్ని ఏ హోదాతో అమిత్ షా ప్రకటించారని ఆయన ప్రశ్నించారు. మీరు (అమిత్ షా) పూజారి కాదు, రామ మందిరానికి సంబంధించిన మహంత్ కూడా కాదని ఎద్దేవా చేశారు. ప్రతి ఒక్కరికీ దైవంపై నమ్మకం ఉంటుందని... అయితే, త్వరలో త్రిపుర అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న సమయంలో, 2024లో లోక్ సభ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఇలాంటి ప్రకటనను ఎందుకు చేశారని ప్రశ్నించారు. మీరొక రాజకీయవేత్త అని, కేంద్ర హోంమంత్రిగా దేశ భద్రతను, దేశంలో శాంతిభద్రతలను పర్యవేక్షించాల్సిన బాధ్యత మీదని చెప్పారు. ఆలయాలకు సంబంధించిన ప్రకటనలు మీకెందుకని ప్రశ్నించారు. ప్రజలకు ఆహార భద్రతను కల్పించడం, రైతుల పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడం వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు.

# భారత యుద్ధ విమాన మహిళా పైలెట్ అవని చతుర్వేది అరుదైన ఘనత

( భారత్, జపాన్ దేశాలు తొలిసారిగా సంయుక్తంగా వైమానిక విన్యాసాలు నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో భారత వాయుసేన స్క్వాడ్రన్ లీడర్ అవని చతుర్వేది అరుదైన ఘనత సొంతం చేసుకోనున్నారు. విదేశాల్లో భారత్ తరఫున యుద్ధ విన్యాసాల్లో పాల్గొంటున్న తొలి మహిళా పైలెట్ గా ఆమె నిలవనున్నారు. ఇండో-జపాన్ సంయుక్త విన్యాసాల్లో అవని సుఖోయ్-30ఎంకేఐ యుద్ధ విమానంతో పాల్గొననున్నారు. అవని 2018లో మిగ్-21 బైసన్ విమానం నడిపిన తొలి మహిళా పైలెట్ గా ఖ్యాతి గడించారు. ఆమె ఒక్కతే ఆ విమానాన్ని నడిపి అతివలు పురుషులకేమీ తీసిపోరని చాటారు. ఈ నేపథ్యంలో, జపాన్ లోని హయకురి వైమానిక స్థావరంలో నిర్వహించే వీర్ గార్డియన్ వైమానిక విన్యాసాల్లో అవని సత్తా చాటేందుకు ఉత్సాహంగా ఉన్నారు. ఈ విన్యాసాలు జనవరి 12 నుంచి 26 వరకు జరగనున్నాయి. ఈ సంయుక్త విన్యాసాల

కోసం భారత వాయుసేన నాలుగు సుఖోయ్-30ఎంకేఐ యుద్ధ విమానాలు, రెండు సీ-17 గ్లోబ్ మాస్టర్- % సైనిక రవాణా విమానాలు, ఐఎల్-78 గగనతల ఇంధన ట్యాంకర్ విమానం, 150 మంది సిబ్బందిని పంపిస్తోంది. అటు జపాన్ తన ఎఫ్-2, ఎఫ్-15 వంటి యుద్ధ విమానాలను రంగంలోకి దించుతోంది.

# మధ్యాహ్న భోజనానికి 34 కోట్లు విడుదల

- మొదటి పేజి తరువాయి
ఒక్కో విద్యార్థి లెక్కన బాల వాటిక, ప్రాథమిక పాఠశాలల్లో రూ.4.97 నుంచి రూ.5.45, ప్రాథమికోన్నత పాఠశాలల్లో రూ.7.45 నుంచి రూ. 8.17, తొమ్మిది, పది తరగతుల్లో రూ.9.95 నుంచి 10.67 (కోడిగుడ్ల ధర కలుపుకొని)కు పెంచారు. పెంచిన ధరలు 2022 అక్టోబర్ 1 నుంచి అమల్లో ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# బీజేపీతోనే రిజర్వేషన్లకు ముప్పు

- మొదటి పేజి తరువాయి
తెలంగాణ బంజారా ఎంప్లాయీస్ సేవా సంఘ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై.. యూనియన్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చాక 6 శాతం ఉన్న రిజర్వేషన్‌ను 10 శాతానికి పెంచినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తున్న 81 వేల ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ల అమలుతో బంజారాలకు భారీగా అవకాశాలు లభిస్తాయని చెప్పారు. గిరిజనులకు రిజర్వేషన్ల పెంపుతో 206 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా వారికి వచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, ఆర్‌టీఐ కమిషనర్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 14-16 వరకు కాలేజీలకు సెలవులు

- మొదటి పేజి తరువాయి
కాలేజీలు తిరిగి 17న తెరుచుకొంటాయని తెలిపారు. సెలవురోజుల్లో తరగతులు నిర్వహిస్తే కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవడమేగాక, గుర్తింపును రద్దుచేస్తామని హెచ్చరించారు.

# రైతులూ.. అపోహలు వద్దు

- మొదటి పేజి తరువాయి
ఉన్నదని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా ఇస్తే పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇప్పటివరకు 1,026 అభ్యంతరాలు వచ్చాయని, ఈనెల 11వరకు అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం ఉన్నదని అన్నారు. గతంలో నిర్ణయించిన మాస్టర్‌ప్లాన్‌తో రైతుల భూములు పోలేదని, ఇప్పుడు కూడా పోవని, రైతులు అనవసరంగా ఆందోళన చెందొద్దని సూచించారు. రైతుల అభ్యంతరాలకు అనుగుణంగా మార్పులు చేయనున్నట్టు తెలిపారు.

# సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..




**(మీర్పేట్ హెచ్ బీ కాలనీ/శుభ తెలంగాణ/జనవరి 7)** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కమ్యూనిటీ హాల్ నందు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్ ను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసిన ఎమ్మెల్యే సీనియర్ సిటిజన్స్ వారికి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ తరపున క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం అలాగే డేకర్ సెంటర్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందనీ అన్నారు. సీనియర్ సిటిజన్స్ అందరూ వారి వారి అనుభవాలను యువకులకు గాని కుటుంబ సభ్యులకి గాని సమాజానికి గాని పంచుకుంటూ సక్రమమైన మార్గంలో వెళ్లే విధంగా సూచనలు చేస్తూ ఆదర్శంగా నిలవాలని కోరారు. సీనియర్ సిటిజన్స్ కాలక్షేపం కోసం ఏర్పాటుచేసిన క్యారం బోర్డ్ లాంటి ఆటలు వారితో కలిసి ఎమ్మెల్యే ఆడుతూ కొంత సమయం గడిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఆసరా కమిటీ ఉపాధ్యక్షులు డా.జీ.నాగేశ్వర రావు,సీన్ రావు, సత్తిరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, సెక్రటరీ మల్లారెడ్డి, మరియు సీనియర్ సిటిజన్ అధ్యక్ష కార్యవర్గం ఆదిరెడ్డి, రామచంద్ర మూర్తి, రామక్రిష్ణ, దేవరాజు,గాలయ్య, బాలయ్య, గణేష్,లక్ష్మారెడ్డి, సేనాపతి, పీవీ రమణ, అంజయ్య, సాయన్న మరియు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మహారాజు బి ఆర్ ఎస్ యువ నాయకులు గోగికర్ శివకుమార్....

**అనారోగ్యం తో బాధపడుతున్న వ్యక్తికి కావలసిన పూర్తి చికిత్స సొంత ఖర్చులతో అందిస్తున్న శివకుమార్..**



**కాప్రా/శుభ తెలంగాణ/జనవరి 7)** గత చాలా సంవత్సరాలుగా అనారోగ్యం తో బాధపడుతున్న గాంధీనగర్ కు చెందిన సల్ల భిక్షపతి సహాయం కోసం అతని బాల్య మిత్రులు రెండు రోజుల క్రితం వార్తా పత్రికల ప్రకటన ఇవ్వడంతో దయార్ద్ర హృదయంతో స్పందించిన కాప్రా కు చెందిన బి ఆర్ ఎస్ యువ నాయకులు గోగికర్ శివకుమార్ ముందుకు వచ్చి అతనికి కావలసిన చికిత్స,టెస్టులు ,ఆపరేషన్ మందులు, దారి ఖర్చులు ఎంతైనా సరే తన సొంత ఖర్చులతో భరించడానికి ముందుకు వచ్చి శనివారం ఉదయం సల్ల భిక్షపతి ని అతని కుటుంబ సభ్యులను తీసుకొని నిమ్స్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్లారు. అతని బాల్య మిత్రులు,గాంధీనగర్ బస్తీ వాసులు , పెద్దలు,గాంధీనగర్ వెల్ఫేర్ మరియు యూత్ అసోసియేషన్ల సభ్యులు పాల్గొని భిక్షపతి ని తన సొంత ఖర్చులతో ఆదుకోవడానికి ముందుకొచ్చిన బి ఆర్ ఎస్ యువ నాయకులు గోగికర్ శివ కుమార్ ను అభినందిచారు. పలు సేవా ,సామాజిక కార్యక్రామాల ద్వారా నిత్యం ప్రజాసేవలో నిమగ్నయ్యే యువ నాయకులుగా శివకుమార్ మరిన్ని సేవాకార్యక్రమము చేసి ప్రజల మన్ననలు పొందాలని బస్తీవాసులు హర్షం వ్యక్తం చేశారు. బాల్య స్నేహితుని ప్రాణాలను కాపాడుకోడానికి అతని బాల్య మిత్రుల సంకల్పం, కొడుకు ఆరోగ్యం కోసం వృద్ధ దంపతుల ఆరాటం,ఒక యువకుని ప్రాణాలు నిలబెట్టడానికి తమ సామాజిక బాధ్యతగా వార్త పత్రికల ద్వారా ప్రచురించిన వార్త పత్రికల ప్రయత్నం , సాటి మనిషి కోసం ఈ గ్రూప్ సభ్యులు,సామాజిక కార్యకర్తలు , ప్రతినిధులు,వివిధ నాయకులు,గాంధీనగర్ వెల్ఫేర్ మరియు యూత్ అసోసియేషన్ సభ్యుల కృషి ఫలితమే యువ నాయకులు గోగికర్ శివకుమార్ రూపంలో భగవంతునిగా అతని కుటుంబానికి భరోసాగా నిలిచారు.

# బాల్కొండలో గంజాయి సేవిస్తున్న 7 గురు అరెస్ట్



నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో ఆర్మూరు గల్లి ప్రాంతంలో గంజాయిసేవిస్తున్న 7 గురిని పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఇందులో 2 మేజర్లు కాగా 5 మైనర్లు(17 సంవత్సరాల వయసుగల) కలిగి ఉన్నారని స్థానిక ఎస్సై కే. గోపి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం లోని ఆర్మూర్ గల్లి లో ఏడుగురు గంజాయి తాగుతూ పోలీసుల కంట పడ్డారని తెలిపారు. వారినీ అరెస్టు చేసి కేసు నమోదు చేశామని అన్నారు.

తల్లిదండ్రులకు విజ్ఞప్తి

పిల్లల తల్లిదండ్రులని ఎస్సై కే. గోపి పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. మీ పిల్లల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని స్నేహం ముసుగులో సాయంత్రం నుండి రాత్రి వరకు నిషేధిత ప్రమాదకరమైన గంజాయి తాగుతూ ఉన్నారని ఇలా చేస్తే వాళ్ళ ఆరోగ్యం,భవిష్యత్తు చెడిపోయే ప్రమాదం ఉందని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఇలాగే బాల్కొండ మండల పరిధిలో ఎవరైనా ఎక్కడైనా గంజాయి సేవించినట్టు తెలిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే.గోపి హెచ్చరించారు. ఈ కేసులో సహాయ సహకారాలు అందించిన తాసిల్దార్ వినోద్, ఆర్ ఐ రవీందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ రాజేశ్వర్, సతీష్ ,లింగన్న, ప్రశాంత్ ,మల్లేష్, పవన్ ,నరేష్ లకు బాల్కొండ ఎస్సై కే. గోపి అభినందించారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంమండల పరిధిలోని ఈ సోజీపేట గ్రామంలో శనివారం నాడు ఈ ఘటన చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి ఈ సోజిపేట గ్రామానికి చెందిన నీరుడి రత్నయ్య 32 సంవత్సరాలు చిన్నచిన్న ఎలక్ట్రిషన్ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు రోజు లాగానే అదే గ్రామానికి చెందిన విశ్వనాథం అనే రైతు దగ్గర బోరు బావి వద్ద స్టార్టర్ రిపేర్ చేసి తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో ఒక పొలంలో పడి ప్రాణాలు విడిచాడు ఈ విషయాన్ని చుట్టుపక్కల ఉన్న రైతులు గమనించి దగ్గరికి వెళ్లి చూసేసరికి బురద మడిలో బోర్లా పడడం అది చూసిన రైతులు వారి కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు సమాచారం అందించారు అక్కడికి వెళ్లి చూసేసరికి అతను చనిపోయి ఉండడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా బోరున విలపించారు మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు ఇట్టి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు కుటుంబ పెద్దదిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఒక్కసారిగా కన్నీరు పెట్టారు విషయం తెలుసుకున్న పుల్కల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అట్టి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పుల్కల్ పోలీసులు తెలిపారు

- వీధిన పడ్డ కుటుంబం
- మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలి
- పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబం
- విషాదఛాయల్లో ఈసోజిపేట్ గ్రామం

# కరోనా టైం లో ఇచ్చిన మందుల బిల్లులు చెల్లించని అధికారులు.



కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని, శనివారం నాడు విలేకరులతో మాట్లాడుతున్న యాదగిరి కరోనాలో లాక్ డౌన్ టైం లో, తన మెడికల్ నుంచి ప్రభుత్వాసుపత్రికి ఇచ్చిన మందులు బిల్లులు ఆసుపత్రి వారు ఇప్పటివరకు ఇంకా చెల్లించలేదని యాదగిరి మెడికల్ ఫార్మసీ యజమాని కే యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పిట్లం ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా టైంలో, ఇచ్చినటువంటి సిరంజులు లేకపోవడంతో ఆస్పత్రి సిబ్బంది తన మెడికల్ నుంచి తీసుకెళ్లారని, వాటికి సంబంధించిన బిల్లులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు డబ్బులు ఇవ్వలేదని, గతంలో ఈ విషయమై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాగా పిట్లం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ త్వరలో, బిల్లులు మొత్తం చెల్లిస్తామని చెప్పిన ఇప్పటివరకు తనకు రావలసిన డబ్బులు చెల్లించలేదని, ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందించి తనకు రావలసిన డబ్బులు ఇప్పించగలరని వారు కోరారు.

# అందుబాటులో లేని హాస్టల్ వార్డెన్ లపై చర్య తీసుకోవాలి.

- ఏ ఐ ఎస్ ఫ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శులు వెలుగు శ్రావణ్ కుమార్, మాలోత్ రవీందర్ నాయక్.




గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శులు వెలుగు శ్రావణ్ కుమార్, మాలోత్ రవీందర్ నాయక్

గూడూరు మండల కేంద్రంలో పలు సంక్షేమ హాస్టళ్లను ఏ ఐ ఎస్ ఫ్ గిరిజన సమాఖ్య బృందం సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టళ్లలో వార్డెన్లు అందుబాటులో ఉండక పోవటం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని వారు అన్నారు, అలాగే ప్రభుత్వము విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచాలని, హాస్టల్ వార్డెన్ లు పెట్టే తప్పుడు బిల్లులను అరికట్టాలని వారు డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఫ్ జిల్లా సహాయకార్యదర్శి మెక వెంకటేష్, చల్ల యాదగిరి , తదితరులు పాల్గొన్నారు.

# TPL హరిప్రియ కప్ సీసన్ 2 లో రెండోవ రోజు




హెరారా హెరీగా మ్యాచులు జరుగుతున్నాయి జరిగిన లీగ్ లో గెలిచిన మ్యాచ్ విజేతలుగా నిలిచిన జట్లు కోయగూడెం కేటీ కింగ్స్ ముత్యాలంపాడు టికెపి టైగర్స్ తడికలపూడి లకు మేనేజ్మెంట్ జాటోత్ నరేష్ నాయక్ ఆధ్వర్యంలో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ లు అందజేసిన టేకులపల్లి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, బేతంపూడి సొసైటీ డైరెక్టర్ లక్కినేని శ్యామ్ టేకులపల్లి 1వ వార్డు సభ్యులు నోముల భాను చందర్, ముత్యాలం పాడు సర్పంచ్ సురేందర్, బానోత్ రవికుమార్,మేనేజ్మెంట్ ప్రవీణ్, సందీప్, హేమంత్,అనిల్ ఆర్మీ,సంతోష్, లడ్డు,బొడా రమేష్,విజయ్ ,రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజలకు చేయుతనిస్తు ఆపదలో అండగా నిలుస్తున్న బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ సేవలు

- సేవలందించడంలో బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ ఎల్లప్పుడు ముందుంటుంది
- ట్రస్ట్ నుండి 10000 ఆర్థిక సహాయం
- బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి



యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన తెలగమల్ల వెంకటయ్య,రాములమ్మకు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న,ఆర్థిక పరిస్థితులతో ఇబ్బంది పడుతూ ఉన్న విషయాన్ని తెలుసుకొని ఆరోగ్యం మెరుగు వైద్యం కోసం వెంటనే స్పందించి బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి తక్షణ సాయం కింద 10000/- రూపాయలను అందజేశారు. అనంతరం తన తండ్రి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసుకున్న బి.యన్.రెడ్డి ట్రస్ట్ ట్రస్టు ద్వారా ఎంతో మందికి ఆర్థిక సాయం అందజేశాము. ప్రజా సేవనే పరమావధిగా భావించి ప్రజా సేవలో ముందుకు కొనసాగుతున్నామని పేద ప్రజల సంక్షేమమే బి.యన్.రెడ్డి ట్రస్ట్ లక్ష్యమని అన్నారు. పేద కుటుంబాలకు ట్రస్ట్ ఎల్లవేళలా అండగా ఉంటుందని ట్రస్ట్ తరపున ప్రతి పేదింటికి ఆర్థిక తోడ్పాటును అందజేస్తామని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డికి ఎల్లప్పుడూ రుణ పడి ఉంటామన్నారు. అలాగే చేసిన మేలు ఎన్నటికీ మరవలేము అన్నారు. సహాయం అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు బండి ఉమారాణి అలెగ్జాండర్, ఓరుగంటి రాధిక శేకర్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంది సుధాకర్, కరోబార్ నుకం మహేందర్, బండి ఈశ్వర్,ముచ్చర్ల ప్రవీణ్,కొమ్ము ప్రవీణ్,కందుకూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన బీసీ సంఘం నాయకులు.



కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి బాబు సింగ్ పదవీకాలం ముగిసినందుకు వారికి మార్కెట్ కమిటీ హాల్ లో, శనివారం నాడు బీసీ సంఘం నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కుమ్మరి యాదగిరి మాట్లాడుతూ, ఆయన పదవీకాలంలో పిట్లం మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విశిష్ట సేవలు చేశారని వారు అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో, మాజీ జడ్పిటిసి కుమ్మరి రాములు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వాసరి రమేష్, బీసీ సంఘం మండల అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపిన యాదవ జాగృతి నాయకులు



సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం లో యాదవ జాగృతి మండలం అధ్యక్షులు పాక సందీప్ యాదవ్ శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతు...తెలంగాణ లోనే 2వ అతిపెద్ద జాతర పెద్దగట్టు జాతర ప్రతి 2 సంవత్సరలకు ఒక్కసారి యాదవ కులస్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో 5 రోజుల పాటు జరుపుకునే పెద్దగట్టు పండుగకు 5 కోట్ల రూపాయలు కేటాయించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ కి, స్థానిక శాసన సభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి మరియు తుంగతుర్తి శాసన సభ్యులు పెద్దలు గాదరి కిశోర్ కుమార్ కి మద్దిరాల మండల యాదవుల తరుపున కృతజ్ఞతలు తెలియజెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో వల్లపు రమేష్ యాదవ్ కసనబోయిన లింగయ్య యాదవ్ భూతం ప్రశాంత్ యాదవ్ మట్టిపెల్లి మల్లేష్ యాదవ్,పోతరాజు సందీప్ యాదవ్,భూతం నాగరాజు యాదవ్,అనిల్ యాదవ్ రమేష్ యాదవ్ సతీష్ యాదవ్ సాయి యాదవ్ తదితరులు.

## ఆల్ ఇండియా పారా లీగల్ వాలంటీర్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల సునీల్ మరియు ప్రధాన కార్యదర్శిగా గుద్దేటి వెంకన్న



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సూర్యాపేట కోర్టులో న్యాయ సేవా సదన్ జిల్లా కోర్టు హాలులో సూర్యాపేట జిల్లా పారలీగల్ వాలంటీర్ల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆల్ ఇండియా పారా లీగల్ వాలంటీర్ల అసోసియేషన్ నూతన అధ్యక్షులు గా యాతాకుల సునీల్, ప్రధాన కార్యదర్శి గుద్దెటి వెంకన్న, ఉపాధ్యక్షులు జటంగి సమునయ్య, ఒగ్గు సోమన్న, బొడ్డు సాలయ్య, సహయ కార్యదర్శులు పోరేళ్ళ లక్ష్మయ్య, ఎ.జయ , పి.సాయి, మహమ్మద్ గౌసుద్దీన్ , కో–శాధికారి నోసిన కోటయ్య లతో పాటు 11 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## స్థలం కేటాయించాలని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు కి గౌడ, కుమ్మరి సంఘాల వినతి...



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గౌడ, కుమ్మరి సంఘాల ప్రతినిధులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గౌడ, కుమ్మరి కులస్తులకు అవసరమైన సంఘం భవనం, ఇతరత్రా సౌకర్యాల కోసం స్థలం కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జి. సురేష్ రెడ్డి, సంఘాల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ కీలు, టోకెన్లు తక్షణమే అందించాలి.



గూడూరు మండల గ్రామ పంచాయతీల యొక్క సర్పంచ్ ఉప సర్పంచ్లకు సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులను జమ చేసే అకౌంట్ల యొక్క డిజిటల్ కీలను అక్రమం గా వారి వద్ద పెట్టుకున్న ఎంపీడీవో, ఎంపీఓలపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకొని గ్రామ పంచాయతీల యొక్క డిజిటల్ కీ లు మరియు టోకెన్లను పంచాయితీ వారికి అందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా నేడు గూడూరు మండల సర్పంచ్ ల ఫోరం తరఫున సర్పంచులు, వారి ప్రతినిధులు గూడూరు ఎస్సై దిలీప్ కు ఫిర్యాదు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలోరాజు,తులసి భవా నివిష్ణు, యాకయ్య ,సురేష్, చిలుకమ్మ, పూజరమేష్, కవితశ్రీను,బాలు,తదితర సర్పంచులు పాల్గొన్నారు.

# చారిత్రక ప్రసిద్ధ ఆలయాల పర్యాటక క్షేత్రంగా పాలకుర్తి

# కాకతీయుల కళా విశిష్టతకు పూర్వ వైభవం

### తెలంగాణ వారసత్వ సంపద పరిరక్షణలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దయాకర్ రావు గారి నియోజకవర్గం కేంద్రం స్వయంగా స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం. మొట్టమొదటి గద్య రచయిత, నిజమైన ఆదికవి పాల్కూరి సోమనాథుని స్వస్థలం కావడంతో పాటు కాకతీయుల కాలంలో నిర్మించిన చారిత్రక ప్రసిద్ధ ఆలయాలకు పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంగా విలసిల్లుతోంది.

- భాగవతాన్ని రాసిన పోతన పుట్టిన స్థలం బమ్మెర.
- రామాయణాన్ని రాసిన వాల్మీకి రచనలు చేసిన ప్రాంతం వల్మిడి.
- క్రీస్తు శకం 9,10వ శతాబ్దాలలో కళ్యాణ, చాళుక్యులు నిర్మించిన అతి విశిష్టమైన త్రికూటాలయంగా చెన్నూరు వెంకటేశ్వర స్వామి టెంపుల్ దేవస్థానం.
- మహిమాన్విత లక్ష్మీనరసింహస్వామి కొలువుగా విలసిల్లుతున్న వాన కొండయ్య ఆలయం.
- వెలమ, రెడ్డిలు కలిసి గొప్పగా నిర్మించిన పురాతన సన్నూరు వేంకటేశ్వర స్వామి ఆలయం
- పాలకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ వారసత్వ సంపదకు చిహ్నాలు.
- సమైక్య రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురై, శిథిలావస్థకు చేరుకుని, ఉనికి కనుమరుగవుతున్న క్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ తెలంగాణ వారసత్వ సంపదను, కాకతీయుల కళా విశిష్టతను కాపాడేందుకు నడుము కట్టారు.
- ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దృష్టికి తీసుకెళ్లి దాదాపు 50 కోట్ల రూపాయలు ప్రత్యేక నిధులు విడుదల చేయించి వాటి పరిరక్షణ పనులు కొనసాగిస్తున్నారు.
- ఈ నేపథ్యంలో నేడు ఈ ఐదు చారిత్రక ప్రసిద్ధ ఆలయాల అభివృద్ధి పనులను జిల్లా అధికారులు, నిపుణులతో పర్యవేక్షించేందుకు వాటిని నేడు సందర్శిస్తున్నారు.
- పాలకుర్తి నియోజకవర్గం లోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించి అక్కడి పనులను పర్యవేక్షించారు.

**మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు మాటలు...**

- శివరాత్రికి పాలకుర్తి కళ్యాణ మండపం ప్రారంభం చేసుకుంటున్నాం.
- 800 ఏళ్ల కింద ఇక్కడ పుట్టిన ఆది కవి పాల్కురికి సోమనాథుడు.
- సామాన్యులకు అర్థమయ్యే విధంగా రచనలు చేశారు.
- ఆయన విగ్రహం ఇక్కడ ప్రతిష్టిస్తున్నాం.
- ఇక్కడ టూరిజం హరిత హోటల్ ఇక్కడ పెడుతున్నాం.
- హోటల్ కోసం స్థలం ఇచ్చిన ఇక్కడ ఉన్న స్థానికులకు వేరే చోట ఇండ్లు ఇచ్చి, టూరిజంలో ఉద్యోగాలు ఇస్తున్నాము.
- ఇక్కడ హరిత హోటల్ 25 కోట్లతో నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని టూరిజం ఎండీ మనోహర్ రావు తెలిపారు.
- పాలకుర్తి బాగా అభివృద్ధి జరిగింది. సంతోషం అనిపించింది.
- శివరాత్రి నాటికి మరిన్ని పనులు చేసి పోతన క్షేత్రాన్ని ప్రారంభం చేసి, హోటల్ కు శంకు స్థాపన చేసేందుకు మంత్రి కేటీఆర్ గారిని, మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను ఆహ్వానిస్తాము.
- ఎక్కువగా ఇక్కడ హరిత వనాన్ని పెంచాలి.
- భాగవతం రాసిన పోతన పుట్టింది బమ్మెర. గతంలో బమ్మెరను, పోతనని ఎవరూ పట్టించుకోలేదు. ప్రొఫెసర్ పాపారావు గారు ఎంత అడిగినా పట్టించుకోలేదు.
- సీఎం కేసీఆర్ గారి దగ్గరికి తీసుకెళ్లడంతో ముఖ్యమంత్రిగారు స్వయంగా వచ్చి 15 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.
- ఇప్పుడు 22 అడుగుల పోతన విగ్రహం తయారు చేస్తున్నాము.
- పోతన ఒక రైతు. భాగవతం రాసిన గొప్ప వ్యక్తి. మన దగ్గర పుట్టడం మనం హర్షించదగింది.
- వల్మిడి గుట్ట మీద కూర్చొని వాల్మీకి రామాయణం రాశారు. సాక్ష్యాలు ఉన్నాయి.
- నేను చిన్నప్పుడు వల్మిడికి వచ్చి రాముడికి కళ్యాణం చేయించే వాళ్ళం.
- గత కొంత కాలంగా నిర్లక్ష్యం కాగా మళ్ళీ ఇప్పుడు 15 కోట్లతో పునరుద్ధరిస్తున్నాం. అక్కడ భారీ వాల్మీకి విగ్రహం పెడుతున్నాం.
- సీఎం కేసీఆర్ గారు అడగగానే వీటి అన్నిటికీ డబ్బులు ఇస్తున్నారు.
- తెలంగాణ వారసత్వ సంపదను పరిరక్షిస్తున్నారు.
- చెన్నూరు త్రికూట ఆలయం కూడా చాలా ప్రసిద్ధమైనది.
- వానకొండయ్య లక్ష్మి నరసింహస్వామి ఆలయం అత్యంత మహిమాన్వితమైనది.
- సన్నూరులో స్థానిక రెడ్డి, వెలమలు కలిసి 800 ఏళ్ల కింద వెంకటేశ్వర స్వామి కట్టారు. శివాలయం కూడా ఉంది. 10 కోట్ల రూపాయలు ఖర్చు చేసి బాగు చేస్తున్నాం.
- నా పెళ్లి కూడా అక్కడే జరిగింది.
- వల్మిడి శ్రీరామ నవమి రోజున ప్రారంభం చేస్తున్నాం.
- ప్రతి కుటుంబం నుంచి భార్యాభర్తలు రావాలి. కళ్యాణం చేయించాలి.
- ఒంటిమిట్ట, భద్రాద్రికి సమానంగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం.

**కలెక్టర్ శివ లింగయ్య గారి మాటలు...**

- జిల్లాకు వచ్చాక టూరిజం ప్రాజెక్టులు చేయాలని మంత్రి గారు చెప్పారు.
- వాటికి డబ్బులు మంజూరు చేయించడం, పనులు వేగంగా చెయ్యించడం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.
- నెలలో చెట్లు పెట్టి ఈ ఆలయాలను అందంగా, పచ్చగా చేస్తున్నాం.
- వీటిలో శివరాత్రికి పాలకుర్తి, శ్రీరామనవమి వాల్మీకి ఆలయాల్లో పండగ వాతావరణం తీసుకొస్తాం.
- ప్రొఫెసర్ పాండు రంగారావు గారి మాటలు...
- ఈ ఆలయాలు ఇంత అభివృద్ధి కావడం, నేడు చూడడం చాలా ఆనంద దాయకం.
- బమ్మెర లో పోతనకు 2010 లో 4 ఎకరాల 10 గంటల స్థలం కొన్నాం. దానికి మంత్రిగారు ఆనాడు లక్ష రూపాయలు ఇచ్చారు. అది పునాది అయ్యింది.
- 22 అడుగుల మంచి విగ్రహం తయారు అవుతుంది..పోతన ఉన్న స్థలం, దున్నిన భూమి, నీళ్ళు తోడిన బావి, ఆయన పూజించిన సరస్వతి మందిరం కూడా చేస్తున్నాం.
- పాలకుర్తిని బ్రహ్మాండమైన పుణ్య క్షేత్రంగా మంత్రి గారు తీర్చి దిద్దుతున్నారు.
- మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫోల్ దేశాయ్ జిల్లాకు సంబంధించిన దేవస్థానాలకు సంబంధించిన రాష్ట్ర జిల్లాస్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నిపుణులు వున్నారు,

# మానవత్వం చాటుకున్న మహనీయులు.





పరిగెడుతున్న కాలంతోపాటు మానవుడు కూడా పరుగులు పెడుతున్న రోజులు మనవి. క్షణం తీరిక లేకపోవడం, పక్కన ఉన్న వారిని పట్టించుకోకపోవడం,మన కుటుంబం,మన జీవితమే లక్ష్యంగా చేసుకొని బ్రతుకుతున్న ఈ ఉరుకులపరుగుల జీవితాలలో సభ్యసమాజం నిలువెత్తు నిదర్శనం.కానీ మానవత్వం ఒకటి ఉన్నదని ఆ మానవత్వం ఇంకా బ్రతికే ఉన్నదని గూడూరు తాసిల్దార్ అశోక్,అపరాజుపల్లి కారోబార్ పాశం.సురేష్ నిరూపించారు.వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ గూడూరు మండలం లోని జగన్నాయకుల గూడెం జాతీయ రహదారి 365 రోడ్డు పక్కన ఉన్నటువంటి బస్టాండు పరిసర ఆవరణలో మూడు రోజుల క్రితం నుండి ఓ తల్లి అక్కడే ఉన్నదని తెలుసుకున్న గూడూర్ తహశీల్దార్ అశోక్, పాశం.సురేష్ ఆ తల్లి దగ్గరికి వెళ్లి ఏ ఊరు తల్లి, ఎక్కడి నుంచి వచ్చావు,ఇక్కడ ఎందుకు ఉన్నావు,ఎన్ని రోజుల నుండి ఉన్నావు అని వారు అడగగా ఆ తల్లి చెప్పలేని బాధతో తన గుండెలోని బాధను కన్నీరుగా కారిస్తూ అధికారులకు ఆ తల్లి ఆవేదన వ్యక్తం చేసుకున్నది.మాది కేసముద్రం మండలం తోపనపల్లి గ్రామం.నా కొడుకులు నన్ను ఇంట్లో నుండి వెళ్లిపోమనడంతో దిక్కుతోచని స్థితిలో ఈ బస్టాండ్ నాకు దిక్కయింది.అని ఆ తల్లి వారితో కన్నీటి శోకమై విలపించింది.చలికి వణుకుతూ ,తాగడానికి నీళ్లు కూడా లేని పరిస్తితి అమెదని గ్రహించి మనసు చెల్లించిన తహశీల్దార్ అశోక్ ,పాశం సురేష్ ఆ తల్లికి మాట్లాడలేని స్థితిలో ఉన్నదాన్ని గమనించి ఆ తల్లికి భోజనం అందించి కడుపునిండా భోజనం పెట్టారు. ఆరోగ్య పరిస్థితి కూడా బాగా లేకపోవడం తో గూడూరు తాసిల్దార్ అశోక్ వెనువెంటనే సిహెచ్ సి కి తీసుకువెళ్లి సకాలంలో వైద్యం అందించి ఆ తల్లికి ఆపద్బాంధవుడు అయినాడు.వెంటనే ఆసుపత్రి సిబ్బంది అయినా సాంబయ్య తన చేతులతోనే తల్లికి భోజనం తినిపించాడు.డాక్టర్లు వైద్య పరీక్షలు జరిపి వైద్యం అందించారు.విషయం తెలుసుకున్న తహశీల్దార్ అశోక్ పోలీసులకు సమాచారం అందించి వెంటనే తోపనపల్లి గ్రామంలో ఉన్న వారి బంధువులకు, కుటుంబ సభ్యులకు ఆ తల్లిని చేరవేయాలని కోరారు. తాసిల్దార్ ఆదేశాల మేరకు గూడూరు పోలీసులు వారి బంధువులకు అందజేస్తామని తెలియజేయడం జరిగింది.గూడూరు తహశీల్దార్ ఒక గొప్ప మనసున్న మనిషి,అధికారులలో కూడా ఇలాంటి గొప్ప వాళ్ళు ఉన్నారా అని చెబుతూ కన్నా కొడుకులు వదిలేసిన ఈరోజులలో ఎలాంటి బంధం లేని గూడూరు తహశీల్దార్ అశోక్ అతల్లికి ఎనలేని సాయం చేసిన వారుగా ఉడిపోతారని ఆ గ్రామస్థులు ఆయనను అభినందించారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళల రక్షణకు ఆమె బృందాలు కీలక పాత్ర పోషించాలి

**సిపి డీఎస్. చౌహాన్ ఐపీఎస్**

శనివారం రోజున రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ ఐపిఎస్



ఎల్బీనగర్ లోని రాచకొండ షి టీమ్స్ కార్యలయాన్ని సందర్శించి షి టీమ్స్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడాతూ ఈవ్ టీజర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలి,వారి పట్ల ఏమాత్రం సహనం ప్రదర్శించవద్దని షి టీమ్స్ కు సూచించారు. ఈవ్ టీజర్లను పట్టుకోవడానికి బాలికలు మహిళలను సురక్షితమైన వాతావరణాన్ని అందించడానికి నిరంతరం పెట్రోలింగ్ ఆపరేషన్ నిర్వహించాలి. సైబర్ స్టాకింగును అరికట్టడానికి సమగ్ర కార్యచరణ ప్రణాళికను రూపొందించాలి. బాలికలు, మహిళల కళాశాలలో, పని ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

అవసరమైనప్పుడు పోలీసులను సంప్రదించడానికి వారికి విశ్వాసం, నమ్మకాన్ని ఇవ్వాలన్నారు. మహిళలకు శాంతియుత సమాజం కోసం షి టిమ్స్ చేస్తున్న కృషిని సిపి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ డిసిపి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, షి టిమ్స్ డిసిసి సలీమా ఐపీస్, షి టిమ్స్ ఎసిపి ఎస్. వెంకట్ రెడ్డి, ఎల్బీనగర్ ఎసిపి శ్రీధర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com